# వాటర్‌షెడ్ కార్యక్రమం - మార్గదర్శక సూత్రాలపై గ్రూపు సభ్యులకు అవగాహన  శిక్షణ నమూనా (మాడ్యూల్)

పాల్గొనువారు: వాటర్‌షెడ్‌లోని గ్రూపు సభ్యులకు


వాసన్

వాటర్‌షెడ్ సపోర్ట్ సర్వీసెస్ అండ్ యాక్టివిటీస్ నెట్‌వర్క్

12-13-452, వీధి నెం.1, తార్నాక, సికింద్రాబాదు- 500 017

ఫోన్: 27015295/27015296

# వాటర్‌షెడ్ కార్యక్రమం - మార్గదర్శక సూత్రాలపై
# గ్రూపు సభ్యులకు అవగాహన  శిక్షణ నమూనా

**నమూన లక్ష్యం:-**

వాటర్‌షెడ్ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా పరోక్షంగా వినియోగించుకుంటున్న సభ్యులకు మార్గదర్శక సూత్రాలపై అవగాహన కల్గించడం.

**నేర్చుకునే ఉద్దేశాలు:**

1. మార్గదర్శక సూత్రాలలో చెప్పిన ఉద్దేశాలపై అవగాహన కల్గి ఉంటారు.
2. వాటర్‌షెడ్ కార్యక్రమ అంతిమ ఫలితాల గురించి తెల్సుకుంటారు.
3. వాటర్‌షెడ్ దానిలో ముఖ్య భాగాలు గురించి బాధ్యతలు తెల్సుకుంటారు
4. ప్రజల భాగస్వామ్యం గురించి అవగాహన కలిగిఉంటారు.

**విషయాలు:**

- వాటర్‌షెడ్ ఉద్దేశాలు, అంతిమ ఫలితాలు
- వాటర్‌షెడ్ అనగానేమి? దానిలో ముఖ్య భాగాలు
- వాటర్‌షెడ్‌లో బృందాల భాద్యతలు
- ప్రజల భాగస్వామ్యం

సమయం : రెండు రోజులు

## మాడ్యూల్ సంక్షిప్తంగా:

**సెషన్ 1**

- ❑ **పరిచయాలు**
- ❑ **శిక్షణ యొక్క ఉద్దేశాలు**

సమయం: 45 నిమిషాలు

**సెషన్ 2**

- ❑ **వాటర్‌షెడ్ అనగా ఏమి? ఎవరి కోసం?**

సమయం : 1 గం. 30 నిమిషాలు

**సెషన్ 3**

- ❑ **మార్గదర్శక సూత్రాలలో చెప్పిన వాటర్‌షెడ్ ఉద్దేశాలు ఏమిటి?**

సమయం: 1 గం

**సెషన్ 4**

- ❑ **వాటర్‌షెడ్ యొక్క అంతిమ ఫలితాలు ఏమిటి?**

సమయం: 1 గంట

**సెషన్ 5**

- ❑ **వాటర్‌షెడ్‌లో బృందాలు వారి బాధ్యతలు**

సమయం: 2 గంటలు

**సెషన్ 6**

- ❑ **ప్రజల భాగస్వామ్యం**

సమయం: 1 గంట

**సెషన్ 7**

- ❑ **ముగింపు, మూల్యాంకణం**

సమయం: 45 నిమిషాలు

సెషన్ 1

- ❑ పరిచయాలు
- ❑ శిక్షణ యొక్క ఉద్దేశాలు
  - ❋ పద్ధతి:- బ్రైన్ స్ట్రోమింగ్, ఆట
  - ❋ ఆట:- పేర్లు చెప్పే ఆట

ఆడే పద్ధతి:

- గ్రూపు సభ్యులందర్ని రౌండుగా (చందమామ) కూర్చొపెట్టాలి.
- మొదటి రౌండు వ్యక్తిగతంగా వారి పేర్లను చెప్పమనాలి
- రెండవ రౌండు మొదటి వ్యక్తి తన పేరు చెప్పిన తరువాత పక్క వ్యక్తి మొదటి వ్యక్తి పేరు చెప్పి అతని పేరు చెప్పాలి, మూడవ వ్యక్తి మొదటి వ్యక్తి, రెండవ వ్యక్తి పేరు చెప్పి అతని పేరు చెప్పాలి. అలా గ్రూపులో ఎంతమంది వున్నారో అందరితో చెప్పించాలి. చివరి వ్యక్తి మొదటి వ్యక్తి దగ్గర నుండి అందరి పేర్లు చెప్పవలసి వుంటుంది.

ఫెసిలిటేటర్ గమనించవలసిన విషయం:-

- గ్రూపులో పేర్లు చెప్తున్నప్పుడు ఎవరికైనా ఒక వ్యక్తికి పేరు తెలియకపోతే ఎదుట వ్యక్తిని అడిగి తెల్సుకోమని ప్రేరిపించాలి.
- గ్రూపులో కార్నర్ గ్రూపులు ఏర్పడకుండా చూడాలి.
- ఈ ఆటవలన అందరి పేర్లు అందరికి తెల్సి ఒకరికొకరు పేర్లతో పిలుచుకోవడం వల్ల వారి మధ్య పరస్పర సహకారం కల్గుతుంది.
- శిక్షణ ఉద్దేశాలు గురించి ఫెసిలిటేటర్ క్లుప్తంగా చెప్పాలి.

సెషన్ 2

- ❑ వాటర్‌షెడ్ అనగా ఏమి? ఎవరి కోసం?
  - ❋ కావలసిన మెటేరియల్ : బ్రౌన్ షీట్లు, మార్కర్లు, తెల్ల కాగితాలు
  - ❋ పద్ధతి : చిన్న గ్రూపుల చర్చ, లెక్చర్ మరియు బ్రెయిన్ స్ట్రోమింగ్
  - ❋ సమయం :1 గం

**ఫెసిలిటేటర్‌కి సూచనలు:**

- వాటర్‌షెడ్ అనగా ఏమిటని సభ్యులను కొంతవరకు బ్రెయిన్ స్ట్రోమింగ్ పద్ధతిలో వారి అభిప్రాయాలు ఆడిగి తెల్సుకోవాలి.
- సభ్యులందరు వారికి తెల్సిన అభిప్రాయాలు చెప్పెటట్లు ఫెసిలిటేటర్ అవకాశం ఇవ్వాలి.
- సభ్యులు చెప్తున్న అభిప్రాయాలను బ్రౌన్ షీటుపై వ్రాయాలి.
- వచ్చిన అభిప్రాయాలన్నింటిని సమీకరణ చేసి వాటర్‌షెడ్ అనగా ఏమిటి? ఎవరి కోసం అన్న విషయం తెలపాలి.

**వాటర్‌షెడ్ అనగా:**

- వాటర్‌షెడ్‌ని తెలుగులో పరివాహక ప్రాంతం అంటారు. ఒక చెరువు, ఒక వాగు లేదా ఒక నదికి నీటిని సమకూర్చే ప్రాంతాన్ని పరివాహక ప్రాంతం అంటారు.
- ఎత్తు ప్రాంతంలో పడిన వర్షపు నీరు వివిధ లోయలు, వాగులు ద్వారా ఒక ప్రాంతం నుండి బయటకు పోతుంది. ఈ ప్రాంతాన్నంతటిని కలిపి వాటర్‌షెడ్ ప్రాంతం అంటారు.

**ముఖ్యమైన ప్రశ్నలు:**

1. వాటర్‌షెడ్ కార్యక్రమము ఎవరికి సంబంధించినది?
2. పేదలు, మహిళలు వాటర్‌షెడ్ కార్యక్రమములో ఏ విధంగా పాల్గొనేటట్లు చేయవచ్చు?
3. భూమి లేనివారికి వాటర్‌షెడ్ ఏవిధంగా ఉపయోగపడుతుంది?

**సమాధానాలు:**

1. వాటర్‌షెడ్ కార్యక్రమం ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడిన వారికి అనగా భూమి ఉన్నవారికి, లేనివారికి ముఖ్యంగా పేదలకు
2. గ్రూపులుగా ఏర్పడి వాటర్‌షెడ్ కార్యక్రమంలో పనుల చేసుకొనుటకు
   - పేదలు మహిళలకు సంబంధించిన అంశాలను ప్రణాళికలో ప్రాధాన్యత ఇవ్వాలి.
   - వారికి నిర్ణయాధికారం కల్పించాలి.
3. భూమిలేని వారు ఏ వనరులపై పరోక్షంగా ఆధారపడుతున్నారో వాటి అభివృద్ధికి ప్రణాళిక చేయుట

**స్టాప్ అండ్ చెక్:**

1. వాటర్‌షెడ్ అంటే ఏమిటి? ఎవరికి అన్న విషయం తెలుసుకున్నారా లేదా?

## సెషన్ 3

- ❑ వాటర్‌షెడ్ ఉద్దేశాల గురించి
  - ❋ కావలసిన మెటీరియల్ : బ్రౌన్ షీట్లు, మార్కర్లు,
  - ❋ పద్ధతి : చిన్న గ్రూపుల చర్చ,
  - ❋ సమయం :1 గం

వివరణ:-

వాటర్‌షెడ్ ఉద్దేశాల గురించి సభ్యులకు తెలియచేయుటకు ఫెసిలిటేటర్ సభ్యులను చిన్న గ్రూపులుగా విభచించాలి. ఒక్కొక్క గ్రూపులో ఒకొక్కరిని నాయకులుగా ఎన్నిక చేసి (బాగా మాట్లాడేవారిని, చుదువు వచ్చే వారుంటే వారిని) గ్రూపు సభ్యులను వాటర్‌షెడ్ కార్యక్రమ ఉద్దేశాల గురించి వాడుక భాషలో వారిని అడిగి సభ్యులనుండి వచ్చిన అభిప్రాయాలను చార్టులపై వ్రాసి ప్రజేంటేషన్ చేయించాలి.

ప్రజెంటేషన్స్ అనంతరం  ఫెసిలిటేటర్ మార్గదర్శక సూత్రాలలో పొందుపరచబడిన ఉద్దేశాలు, సభ్యుల చెప్పిన అభిప్రాయాలను కలిపి వాటర్‌షెడ్ ఉద్దేశాల గురించి తెలియ చేయవలయును.

**ముఖ్య ప్రశ్నలు:**

1. వాటర్‌షెడ్ ఉద్దేశాలు ఏమిటి?

సమాధానాలు:

**ఉద్దేశాలు:**

14. ప్రతి వాటర్‌షెడ్ ప్రాజెక్టు ఉద్దేశాలు ఈ విధంగా ఉంటాయి:

(I) ప్రతి వాటర్‌షెడ్ మీద ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ ఆధారపడ్డ  గ్రామ ప్రజల ఆర్థికాభివృద్ధికి ఈ కింది చర్యలు చేపట్టటం:

- (అ) కరువు ప్రతికూల ప్రభావాన్ని తగ్గించటానికీ, జీవారణ క్షీణతను అరికట్టడానికి వాటర్‌షెడ్ సహజ వనరులైన నేల, నీరు, వృక్ష సంపదల సక్రమ వినియోగం
- (ఆ) పొదుపు, ఆదాయం పెంపొందించే ఇతర కార్యక్రమాలను ప్రోత్సహించటానికి ఉపాధి కల్పన, మానవ, ఆర్థిక వనరుల అభివృద్ధి చేపట్టటం

(II) ఈ దిగువ చర్యల ద్వారా గ్రామంలో  జీవావరణ సమతౌల్యాన్ని పునరుద్ధరించడం:

- (అ) వాటర్‌షెడ్ లోని సహజ వినరుల ఉత్పాదక శక్తిని పెంచటానికి, సృష్టించిన సంపదల నిర్వహణా, మరమ్మతుకూ గ్రామ ప్రజలు పూర్తి బాధ్యత వహించటం
- (ఆ) స్థానిక సాంకేతిక విజ్ఞానాన్ని, అందుబాటులోని వస్తువులను ఉపయోగించుకుని తేలికైన చిన్న ఖర్చు తక్కువ సాంకేతిక పరిష్కారాలు, వ్యవస్థాగత ఏర్పాట్లు

(III) వాటర్‌షెడ్ ప్రాంతాలలో వనరులు లేని పేదల, మహిళల ఆర్థిక, సామాజిక స్థితిని మెరుగుపరచడానికి ప్రత్యేక  ప్రాధాన్యత

- (అ) భూమి, నీటి వనరుల అభివృద్ధి ప్రయోజనాలనూ, తత్ఫలితంగా పెరిగే బయోమాస్ ఉత్పత్తినీ మరింత సమంగా పంపిణీ చేయటం
- (ఆ) ఆదాయం సమకూర్చే కార్యక్రమాలు మరింత అందుబాటులోకి వచ్చేలా చేయడం, వారి మానవ వనరుల అభివృద్ధిపై కేంద్రీకరించటం

స్టాప్ అండ్ చెక్:

1. ఉద్దేశాల పట్ల అవగాహన కలిగిందా లేదా?

సెషన్ 4

- ❑ వాటర్‌షెడ్ యొక్క అంతిమ ఫలితాలు:
  - ❋ కావలసిన మెటీరియల్ : బ్రౌన్ షీట్లు, మార్కర్లు,
  - ❋ పద్ధతి : చిన్న గ్రూపుల చర్చ,
  - ❋ సమయం :1 గం

ఫెసిలిటేటర్లు చేయవలసిన పనులు:

1. అంతిమ ఫలితాల గురించి చర్చించి ప్రజెంటేషన్ చేయించాలి.
2. ప్రజెంటేషన్ అనంతరం మార్గదర్శక సూత్రాలలో చెప్పిన అంతిమ ఫలితాలలో చెప్పాలి.
3. ఉద్దేశాలకి, ఫలితాలకి మధ్య తేడాను గుర్తించేలా సభ్యులకు తెలియచేయాలి
4. ఉద్దేశాలకు, పనులకు మధ్య తేడాగురించి చెప్పాలి.

ముఖ్యమైన ప్రశ్నలు:

1. అంతిమ ఫలితాలు ఏమిటి?

15. ప్రాజెక్టు ముగిసేనాటికి ప్రతి వాటర్‌షెడ్‌లో ఈ దిగువ ఫలితాలు సాధించాలి:

(I) వాటర్‌షెడ్ ప్రాంతంలోని సాగు భూముల, సాగులో లేని భూములు, వాగుల అభివృద్ధికి తలపెట్టిన అన్నీ పనులూ/ కార్యక్రమాలు వినియోగదారుల బృందాల సక్రియ భాగస్వామ్యంతో, వారి వంతు వాటా చెల్లింపులతో పూర్తి చెయ్యాలి.

(II) సృష్టించిన ఆస్తుల నిర్వహణ, మరమ్మతుల బాధ్యతను వినియోగదారుల బృందాలు / పంచాయతీ ఇష్ట పూర్వకంగా చేపట్టి అందుకు తగిన యజమాన్య, ఆర్థిక ఏర్పాటు చేయాలి.

(III) వాటర్‌షెడ్ అభివృద్ధి బృందం (వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్ టీం - డబ్ల్యు.డి.టి.) ప్రాజెక్టు కాలం ముగియటంతో వెళ్ళిపోయిన తరువాత తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించటానికి వాటర్‌షెడ్ కమిటి (డబ్ల్యు.సి.) సభ్యులకూ (చూడండి పేరా 37), కార్యదర్శి, వాలంటీర్లు వంటి సిబ్బందికీ వారి జ్ఞానాన్ని అభివృద్ధి చెయ్యటానికీ, సాంకేతిక / యాజమాన్య, ప్రజలను సంఘటిత పరిచే నైపుణ్యాలను పెంపొందించడానికీ శిక్షణ నిచ్చి వుండాలి.

(IV) పొదుపు, ఆదాయనిచ్చే ఇతర కార్యక్రమాలు చేపట్టడానికి గ్రామ ప్రజలను అనేక ఏక సారూప్యత (హోమెజీనస్) స్వయం సహాయక బృందాలు (సెల్ఫ్ హెల్ఫ్ - గ్రూపులు ఎస్. హెచ్.జి)(చూడండి పేరా 71),గా సంఘటిత పరిచి ఉండాలి, ఈ గ్రూపులు స్వయం సమృద్ధికి అవసరమయిన ఆర్థిక వనరులను సమకూర్చుకుని సభ్యుల నుండి తగిన నిబద్ధత కలిగిఉండాలి.

స్టాప్ అండ్ చెక్:

1. అంతిమ ఫలితాల గురించి తెల్సుకున్నారా లేదా?

## సెషన్ 5

- ❑ వాటర్‌షెడ్ లోని ముఖ్య భాగాలు- బాధ్యతలు
  - ❋ కావలసిన మెటేరియల్ : బ్రౌన్ షీట్లు, మార్కర్లు,
  - ❋ పద్ధతి : చిన్న గ్రూపుల చర్చ,
  - ❋ సమయం :2 గంటలు

వాటర్‌షెడ్‌లోని ముఖ్య భాగాలు:

1. కమిటీ, 2. వాటర్‌షెడ్ అసోసియేషన్, 3, వినియోగదారుల బృందాలు, 4, స్వయం సహాయక బృందాలు, 5. డబ్ల్యు.డి.టి., 6. పి.ఐ.ఏ.

బాధ్యతలు:

# పి.ఐ.ఎ. ల బాధ్యతలు:

1. వాటర్‌షెడ్ స్థాయిలో సంఘాలకు శిక్షణ ఇవ్వడం స్వావలంబన వచ్చే స్థాయికి తీసుకు వెళ్లడం
2. గ్రామీణ భాగస్వామ్యం అంచనా పద్ధతి నిర్వహించడం గ్రామస్థులను సంఘటితం చేయడం
3. ప్రతి వాటర్‌షెడ్‌కి ప్రజల భాగస్వామ్యముతో ప్రణాళిక తయారు చేయడం
4. వాటర్‌షెడ్ అసోసియేషన్, కమిటి అవసరమైన తీర్మానాలు చేసేలా ప్రోత్సహించడం
5. వాటర్‌షెడ్ పనులలో సాంకేతిక సలహాలు ఇవ్వడం
6. జమా ఖర్చు లెక్కలతో సలహాలిస్తూ తనిఖి చేయడం
7. స్థానిక సాంకేతిక విజ్ఞానాన్ని ఆమోదించడం
8. తక్కువ ఖర్చు ఆయ్యేలా చూడడం, సమీక్ష చేయడం
9. వాటర్‌షెడ్ ప్రాజెక్టు తయారీ, అందులో సమన్వయం, పర్యవేక్షణ

**వాటర్‌షెడ్ అసోసియేషన్ యొక్క బాధ్యతలు:**

1. వాటర్‌షెడ్ అసోసియేషన్ రిజిస్ట్రేషన్ ఆఫ్ సొసైటీస్ యాక్ట్ కింద రిజిష్టర్ చేయించాలి.
2. నియమావళి మరియు పాటించు పద్ధతులు ఏర్పరచుట
3. అన్ని బృందాలు, వాటర్‌షెడ్ ప్రజల అసోసియేషన్ సమావేశమునందు పాల్గొనునట్లు చూచుట
4. అసోసియేషన్ సమావేశము కనీసము 6 నెలల కొకసారి జరుపుట
5. తీర్మానములు అవసరమున్న వరకు తీసుకొనుట, ప్రణాళిక తయారీలో కమిటీ, గ్రూపులకు సహాయపడుట
6. కమిటీచే తయారు చేయబడు వాటర్‌షెడ్ అభివృద్ధి ప్రణాళికను ఆమోదించి సమర్పించుట
7. అభివృద్ధి ప్రణాళిక తయారీలో పరిష్కారము కాని తగాదాలను విచారించి తగు నిర్ణయాలు తీసుకొనుట
8. వాటర్‌షెడ్‌లోని జమా ఖర్చు పద్ధతులను ఆమోదించుట
9. అభివృద్ధి నిధిని ఏర్పాటు చేయుట దానిని అభివృద్ధి పరచుట
10. ప్రాజెక్టు పూర్తయిన తదుపరి పనులు పరిరక్షణ మరియు ఆస్తులను కాపాడుట

**వాటర్‌షెడ్ కమిటీ యొక్క బాధ్యతలు:**

1. వాటర్‌షెడ్ నందలి రోజువారిగా నిర్వహింపడు కార్యక్రమాలు పర్యవేక్షించుట.
2. అసోసియేషన్ సమావేశంలో సూచింపబడు నిధులు, బాధ్యతలు తప్పనిసరిగా పాటించుట
3. వాటర్‌షెడ్ అసోసియేషన్ కమిటి సమావేశములు నిర్వహించి తీర్మానములు అమలు పరచుట
4. వినియోగదారుల బృందాలకు కార్యచరణ ప్రణాళిక తయారీలో సహాయ సహకారాలుఅందించుట

5. వాటర్‌షెడ్ అసోసియేషన్ కమిటి లెక్కల రికార్డు తయారు చేయుట
6. జమా ఖర్చులు వ్రాసి సంబంధింత లెక్కలను వాటర్‌షెడ్ అసోసియేషన్ ఆమోదం కోసం తెలియ చేయడం
7. స్వయం సహాయక సంఘాల వినియోగదారుల సంఘాల లెక్కల తయారీలో సహాయపడుట మరియు తనిఖీ చేయుట
8. గ్రూపుల నుంచి లబ్దిదారుల నుంచి వచ్చిన కార్యచరణ ప్రణాళికల్నింటిని సమకూర్చుట
9. వాటర్‌షెడ్‌లో పూర్తియిన పనులను తనిఖీ చేయవలయును.
10. రైతుల వద్దనుండి వారి వాటాను వసూలు అయ్యేటట్లు చూడడం
11. కార్యక్రమాన్ని అమలు చేస్తూ మరియు ప్రగతిని సమీక్షించుట

**ఫెసిలిటేటర్ బాధ్యతలు నిర్వహకుడు బాధ్యతలు:**

1. స్వయం సహాయక సంఘాలు, వినియోగదారుల బృందాలు వాటర్‌షెడ్అసోసియేషన్ మధ్య సమన్వయ కర్తగా వ్యవహరించడం.
2. గ్రూపుల వారీగా వివరాలు అందరికి తెలియ చేయడం
3. ప్రతి గ్రూపులోనూ, ఆ గ్రూపు యొక్క మొత్తం సభ్యులతో సమావేశం ఏర్పాటు చేయడం
4. వినియోగదారుల బృందాలకు కార్యాచరణ ప్రణాళిక తయారు చేయడంలో సహాయపడటం
5. అసోసియేషన్ ఆమోదించిన ప్రణాళికను డిపిఎపి కి సమర్పించడంలో చురుకైన పాత్ర తీసుకోవడం
6. స్వయం సహాయక బృందాలను సమావేశపరచి వారి సమస్యలువారే చర్చించుకుని పరిష్కరించుకొనేటట్లు చేయడం పొదుపు ప్రోత్సాహించడం
7. డ్వాక్రా గ్రూపులను బలోపేతంగా చేయడం
8. మహిళలకు, భూమి లేని వారికి ఎస్.సి. మరియు ఎస్.టి లకు సహాయం అందేలా చూడడం
9. అన్నిసమావేశాలలో అందరు సభ్యులు పాల్గొనేలా చర్యలు తీసుకోవడం
10. కార్యాచరణ ప్రణాళిక ప్రకారంగా పనులు అమలు జరిగేలా చేయడం
11. వాటర్‌షెడ్ పనులు, కొలతలు, లెక్కలు, తనిఖి చేయడం
12. వారంతర ప్రగతి రిపోర్టును పి.ఐ.ఏ. కి సమర్పించడం

**స్వయం సహాయక గ్రూపుల బాధ్యతలు:**

1. స్వయం సహాయక గ్రూపుల సమావేశము కనీసం నెలకొకసారి జరపాలి.
2. జమా ఖర్చుల లెక్కలు ఎప్పటికప్పుడు రాస్తూ ఉండాలి.
3. ఇచ్చిన రుణాలలో ఇంచుమించు 80 శాతం కాలపరిమితి లోపే వసూలు చేసుకుంటూ వుండాలి.
4. ఆర్థిక వనరులలో ఇంచుమించు50 శాతము సభ్యుల ద్వారా సమకూర్చుకుని వ్యాపారం నిర్వహించుకోవాలి.
5. స్వయం సహాయక కార్యక్రమాలు చేపట్టి నిర్వహించుకోవాలి.
6. వాటర్‌షెడ్ కమిటి సమావేశములో పాల్గొన్న సభ్యులు ఆ నిర్ణయాలను మిగిలిన సభ్యులకు తెలియ చేయాలి.

7. స్వయం సహాయక గ్రూపులు చేయు పనులు వారు ఎదుర్కొన్న సమస్యలన్నింటిని వాటర్‌షెడ్ కమిటీలో చర్చించాలి.
8. వాటర్‌షెడ్ కార్యాచరణ ప్రణాళిక తయారీలో ఎస్.హెచ్.జి లు పాల్గొని తాము చేయు కార్యక్రమాలు పొందుపరచగలగాలి.
9. వాటర్‌షెడ్‌లో రివాల్వింగ్ ఫండ్‌ను ఎస్.హెచ్.జిల ఉపయోగించుకోవచ్చు. దానిని అందరి మధ్య రివాల్వ్ అయ్యేటట్లు చూడవలసిన బాధ్యత ఎస్.హెచ్.జి లది

**వినియోగదారుల బృందాల బాధ్యతలు:**

1. వాటర్‌షెడ్ ప్రజలలో ఇంచుమించు 50 శాతం కనీసం ఒక వినియోగదారుల బృందంలో సభ్యత్వం కలిగి ఉండాలి.
2. వాటర్‌షెడ్ పనులు, కార్యక్రమాలలో ఇంచుమించు 80 శాతం సంబంధిత వినియోగదారుల బృందాలు స్వయంగా అమలు చేసి ఉండాలి.
3. నెలకు కనీసం ఒకసారి క్రమ తప్పకుండా సమావేశం అవుతూ, సభ్యుల ఏకాభిప్రాయం ద్వారా నిర్ణయాలు తీసుకుంటూ ఉండాలి.
4. తమకు సంబంధించిన పనులకు అయిన ఖర్చులలో నిర్దేశిత సూత్రాల ప్రకారం చెల్లించాల్సిన వాటాను నగదు రూపంలో కాని శ్రమ, వస్తు రూపంలో కాని ఐచ్ఛికంగా ఇంచుమించు 80 శాతం సభ్యులు ఇచ్చి ఉండాలి.

ముఖ్యమైన ప్రశ్నలు:

1. బాధ్యతలు ఉండాలా?
2. గ్రూపులలో బాధ్యతలు ఎలా పంచుకుంటారు?

ఫెసిలిటేటర్ల సూచనలు:

పైనిచ్చిన ప్రశ్నలను దృష్టిలో ఉంచుకుని సభ్యులనుండి బాధ్యతలు అనగా ఏమిటి? వాటి అవసరం నిర్వహించే క్రమం గురించి చర్చించి పై పేర్కొన్న అందరి బాధ్యతల గురించి తెలియ చేయాలి.

స్టాప్ అండ్ చెక్:

1. బాధ్యతల పట్ల అవగాహన కల్గిందా లేదా?

## సెషన్ 6

- ప్రజల భాగస్వామ్యం - ఎందుకు
  - కావలసిన మెటీరియల్ : బ్రౌన్ షీట్లు, మార్కర్లు, పోస్టర్లు (భాగస్వామ్యంతో పనిచేస్తున్న)
  - పద్ధతి : లెక్చర్, డైలాగ్
  - సమయం :1 గంట

భాగస్వామ్యం అనగా బలహీనులు, వనరులపై మరియు వాటిని కట్టుదిట్టం చేసే బలవంతులను ఎదుర్కొని వాటిని పొందగలిగే ప్రక్రియను భాగస్వామ్యం అంటారు.

ఎందుకు?
- ✪ సమస్యలు వాళ్ళవి, వాళ్ళే పరిష్కరించుకోవాలి
- ✪ మనకంటే వాళ్ళకే సమస్యలు బాగా తెలుసు
- ✪ పరిష్కారాలు (కనీసం కొన్ని) వాళ్ళకే తెలుసు

భాగస్వామ్యం ఉంటే
- ✪ తమది అన్న భావన ఏర్పడుతుంది.
- ✪ పనుల నాణ్యత బాగుంటుంది
- ✪ ఖర్చు తగ్గుతుంది.
- ✪ సకాలంలో పూర్తి అవుతాయి
- ✪ నిర్వహణ, మరమ్మతులు సక్రమంగా జరుగుతాయి.

ముఖ్యమైన ప్రశ్నలు:
1. భాగస్వామ్యం ఎందుకు?
2. భాగస్మామ్యం ఉంటే లాభాలు ఏమిటి?

సమాధానాలు:

పైన పేర్కొనబడినవి

గమనిక: ఫెసిలిటేటర్ పైన ఇచ్చిన రెండు ప్రశ్నలు దృష్టిలో ఉంచుకుని సభ్యులతో చర్చించాలి.

స్టాప్ అండ్ చెక్:
1. ప్రజల భాగస్వామ్యం పట్ల అవగాహన కలిగిందా లేదా?

సెషన్ 7

- ❑ సమీకరణ - మూల్యాంకనం, ఫీడ్ బ్యాక్, ముగింపు
  - ❋ కావలసిన మెటేరియల్ : బ్రౌన్ షీట్లు, మార్కర్లు,
  - ❋ పద్ధతి : ప్లీనరీ, చర్చ
  - ❋ సమయం :45 నిమిషాలు

**వాసన్**

❊ ఫెసిలిటేర్ జరిగిన రెండు రోజుల కార్యక్రమాన్ని ఏ విషయాలు ఏ పద్ధతిలో నేర్చుకున్నారు అని సభ్యులను అడుగుతూ వారి చెప్పిన విషయాలను బ్రౌన్ షీట్‌మీద వ్రాయాలి.

❊. శిక్షణ కార్యక్రమం ఎలా ఉంది? ఏమి నేర్చుకున్నారు మీ పనులలో ఈ విషయాలను ఎలా ఉపయోగిస్తారు? ఈ ప్రశ్నలతో సభ్యుల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలి.

❊ ఆఖరిగా సభ్యులందరికి ధన్యవాదాలు తెలియచేసి కార్యక్రమాన్ని ముగించాలి.

❊ శిక్షణానంతరం ఫెసిలిటేటర్సు సభ్యులు చెప్పిన ఫీడ్ బ్యాక్ పై రివ్యూ చేసుకుని తరువాత జరిగే శిక్షణలను మెరుగుపర్చుకోవాలి.